
Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

epaper.telanganaveena.com | సంపుటి :1 | సంచిక: 316 | హైదరాబాద్ | గురువారం | 01 -08 - 2024 | పేజీలు: 8 | రూ.3/-





## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం



● ప్రమాణం చేయించిన చీఫ్ జస్టిస్ అలోక్ అరాధే

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై 31:** తెలంగాణ నూతన గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్‌భవన్‌లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు. ప్రమాణ స్వీకార సిఎం రేవంత్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. అనంతరం మంత్రులు, పలువురు నేతలు అభినందనలు తెలిపారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి కూడా పుష్పగుచ్ఛం ఇచ్చి అభినందించారు. తరవాత గవర్నర్‌తో సిఎం, మంత్రులు గ్రూప్ ఫోటో దిగారు. ఆ తదుపరి హై టీలో వివిపిలు పాల్గొన్నారు. 1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రిపుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రిపుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో భాజపాలో చేరారు. తెలంగాణ భాజపా నేత ఇంద్రసేనారెడ్డి త్రిపుర గవర్నర్‌గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్‌గా రావడం విశేషం.

# సబితా VS రేవంత్





● సబితక్కపై అనుచితంగా మాట్లాడలేదు
● నేనెవరి పేర్లు అసెంబ్లీలో ప్రస్తావించలే
● గతంకన్నా మిన్నగా ..ప్రజాస్వామ్యంగా సమావేశాలు
● మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై 31:** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తనపై ఎందుకు కక్ష కట్టారని బిఆర్ఎస్ ఎంఎల్ఎ సబితా ఇంద్రారెడ్డి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఆశాకిరణం అవుతావని తానే చెప్పానని, సిఎం అవుతావని కూడా చెప్పానని, మనస్ఫూర్తిగా రేవంత్‌రెడ్డిని ఆశీర్వదించానన్నారు. సబితక్క తనని కాంగ్రెస్‌లోకి ఆహ్వానించిన మాట వాస్తవమేనని సిఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వ్యక్తిగతంగా జరిగిన సంభాషణ సభలో చెప్పారు కాబట్టే అప్పుడు జరిగిన పరిణామాలను సభలో చెప్పాల్సి వచ్చిందన్నారు. వివరాలు 2లో

# రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా



● పదేళ్ల పనుల్లో కెసిఆర్ ఉన్నారు
● ఆయన ఆనవాళ్లను చెరిపేయలేరు
● అసెంబ్లీలో కెటిఆర్ విమర్శలు

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జులై 31:** గత పదేండ్లలో ఏం మంచి జరిగిందో చెబుదామంటే రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి కేసీఆర్ ఫోబియా పట్టుకుందని సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ తెలిపారు. మాట్లాడితే కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని అంటున్నారు. చేరిపేయలేని, తుడిపేయలేని, దాచెయ్యలేని ఆనవాళ్లు కేసీఆర్ ఆనవాళ్లు. ఎలా చెడిపేస్తారు కేసీఆర్ ఆనవాళ్లను అని ప్రశ్నిస్తూ కాంగ్రెస్ ప్రభుత్వంపై కేటీఆర్ నిప్పులు చెరిగారు.కాళేశ్వరం జలసవ్వడిలో కేసీఆర్.. కాకతీయ చెరువు మత్తడిలో వివరాలు 2లో

## వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

● కొనసాగుతున్న సహాయక చర్యలు
● ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు



2లో

## ప్రధాని మోడీతో డికె శివకుమార్ భేటీ

బెంగళూరు అభివృద్ధికి సహకరించాలని వినతి



2లో

## కవిత తదితరుల కస్టడీ 13 వరకు పొడిగింపు

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జులై 31:** ఎక్సైజ్ కుంభకోణానికి సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో ఢిల్లీ ముఖ్యమంత్రి అరవింద్ కేజ్రీవాల్, మాజీ ఉప ముఖ్యమంత్రి మనీష్ సిసోడియా జుడిషియల్ కస్టడీని ఆగస్టు 13 వరకు ఢిల్లీ కోర్టు పొడిగించింది. బిఆర్ఎస్ ఎంఎల్సి కె కవిత కస్టడీని కూడా ప్రత్యేక న్యాయామూర్తి కావేరీ బవేజా 13 వరకు పొడిగిస్తూ బుధవారం ఆదేశాలు జారీచేశారు. ఇదే కుంభకోణానికి సంబంధించి సిబిఐ నమోదు చేసిన అవినీతి కేసులో సిసోడియా, కవితల జుడిషియల్ కస్టడీని ఆగస్టు 9 వరకు కోర్టు పొడిగించింది. ఇదివరకు విధించిన జుడిషియల్ కస్టడీ గడువు ముగియడంతో నిందితులను బుధవారం కోర్టులో హాజరుపరిచారు.



## తెలంగాణలో రైతు రుణ మాఫీ

- హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్



2లో

# సిఎం రేవంత్‌తో మంత్రాలయ పీఠాధిపతి భేటీ



**తెలంగాణవీణ/హైదరాబాద్,జూలై31:** మంత్రాలయం పీఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ సుబుదేంద్ర తీర్థ స్వామిజీ బుధవారం ముఖ్యమంత్రిని ఆయన నివాసంలో కలిసారు. ఆగష్టు 20,21,22న మంత్రాలయంలో జరిగే రాఘవేంద్రస్వామి ఆరాధనోత్సవాలకు ముఖ్యమంత్రిని పీఠాధిపతి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. స్వామితో పాటు ఎమ్మెల్యేలు వాకాటి శ్రీహరి, చిట్టెం పర్ణికా రెడ్డి, జి. మధుసూదన్ రెడ్డిలు సిఎంను కలిశారు. ఈ సందర్భంగా సిఎం పీఠాధిపతిని సన్మానించారు.

# ప్రధాని మోడీతో డికె శివకుమార్ భేటీ

**- బెంగళూరు అభివృద్ధికి సహకరించాలని వినతి**



**తెలంగాణ వీణ/బెంగళూరు,జూలై31:** కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బుధవారం ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీని కలిశా రు. బెంగళూరు అభివృద్ధి, రాష్ట్రంలో సాగునీటి ప్రాజెక్టులకు మరిన్ని నిధులు ఇవ్వాలని కోరారు. గుజరాత్ గిఫ్ట్ సిటీ తరహాలో బెంగళూరును అభివృద్ధి చేయాలని కర్ణాటక ప్రభుత్వం విజ్ఞప్తి చేసిందని చెప్పారు. ఆ అభ్యర్థనను సానుకూలంగా పరిగణిం చకపోవడంతో టన్నెల్ ప్రాజెక్ట్, సిగ్నల్ రహిత కారిడార్, ప్రధాన రహదారులు, బెంగుళూరులో తుఫాను నీటి కాలువల అభివృద్ధి, నీటిపారుదల ప్రాజెక్టుల కోసం మరిన్ని నిధులు కోరామని అన్నా రు. కాగా, జాతీయ ఖజానాకు అత్యధిక పన్నులు అందజేసే రెండో మహానగరం బెంగళూరు అని డీకే శివకుమార్ తెలిపారు. అయితే కేంద్ర బ్జడెట్‌లో ఏమీ కేటాయించలేదని విమర్శించారు. అందుకే మౌలిక సదుపాయాలకు నిధులు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు చెప్పారు. ఎగువ తుంగభద్ర ప్రాజెక్టుపై గత బ్జడెట్‌లో రూ. 5,300 కోట్లు కేటాయించినప్పటికీ కేంద్రం ఎలాంటి నిధులను విడుదల చేయకపోవడాన్ని ప్రధాని దృష్టికి తీసుకెళ్లానని అన్నారు. మరోవైపు తమిళనాడుకు నిర్దేశిత నీటి కంటే అదనపు నీటిని జూలైలో విడుదల చేయడంపై ప్రధాని మోదీకి వివరించినట్లు డీకే శివకుమార్ తెలిపారు. మహాదాయి సమస్యపై జోక్యం చేసుకోవాలని ప్రధానిని కోరినట్లు చెప్పారు. అయితే రెండు రాష్ట్రాలు ఈ సమస్యను పరిష్కరించుకోవాలని ఆయన సూచించినట్లు వెల్లడించారు.

# నేడు వయనాడ్‌లో రాహుల్, ప్రియాంకల పర్యటన



**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జులై 31:** లోక్‌సభలో ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ, కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ గురువారం కేరళలోని వయనాడ్‌ను సందర్శించి కొండ చరియలు విరిగిపడిన దుర్ఘటన బాధితులను పరామర్శిస్తారని వర్గాలు తెలిపాయి. ముందుగా నిర్ణయించిన ప్రకారం రాహుల్, ప్రియాంక బుధవారం వయనాడ్‌ను సందర్శించవలసి ఉండగా భారీ వర్షం, ప్రతికూల వాతావరణం కారణంగా వారు అక్కడకు చేరుకోలేరని అధికారులు తెలియచేశారు. దీంతో వారిద్దరూ తమ ప్రయాణాన్ని వాయిదా వేసుకున్నారు. మేప్పడిలోని ప్రభుత్వ హయ్యర్ సెకండరీ పాఠశాల, సెయింట్ జోసెఫ్ అప్పర్ ప్రైమరీ స్కూలులో ఏర్పాటు చేసిన సహాయ శిబిరాలను రాహుల్, ప్రియాంక గురువారం సందర్శిస్తారని వర్గాలు తెలిపాయి. మేప్పడిలోని డాక్టర్ మూపెన్స్ మెడికల్ కాలేజీని కూడా వారిద్దరూ సందర్శిస్తారని వారు చెప్పారు.

# ఆర్టీసి బస్సుల్లో మహిళల ప్రయాణంకు సంబంధించి కావాలని కొందరు దుష్ప్రచారం!-శాసన సభలో మంత్రి పొన్నం

**తెలంగాణ వీణ/హైదరాబాద్,జూలై31:** ఆర్టీసి బస్సుల్లో మహిళల ప్రయాణంకు సంబంధించి కావాలని కొందరు కొన్ని వీడియోలు తీసి వారి పార్టీ సోషల్ మీడియా ద్వారా వస్తున్నాయని, వాటిని విచారించాలని రవాణ మరియు బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం శాసనసభ సమావేశాల్లో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హుజురాబాద్ నుండి జమ్మికుంట వెళ్తున్న బస్సులో ఊరికే వెళ్లిపోయాలు తీసుకుంటు వెళ్తున్నారని వీడియోలు వచ్చాయన్నారు. రవాణా శాఖ మంత్రిగా డిసెంబర్ 9 నుండి మహిళకు ప్రవేశపెట్టిన ఉచిత బస్సు సౌకర్యంపై స్కీమ్ సక్సెస్ అయిందని మొదటి నుండి కల్ల మంట జరుగుతుందన్నారు. ఆటో కార్మికుల పేరు మీద మాట తెస్తున్నారు..మీకు మహిళలు బస్సుల్లో ఉచితంగా ప్రయాణం



చేయడం ఇష్టమా లేదా..? వాళ్ళని అవమానపరిచే విధంగా మాట్లాడుతున్నారు..అని బిఆర్ఎస్ ఎమ్మెల్యేలపై మండిపడ్డారు. ఇప్పటి వరకు ఆర్టీసీలో 70 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని మంత్రి తెలిపారు. మహిళను అవమాన పరిచే విధంగా ఏం పని లేక తిరుగుతున్నారనీ అవహేళనగా వస్తున్న వీడియోల మీద చర్యలు తీసుకోవాలని మంత్రి పోలీసులను ఆదేశించారు.మెట్రో వచ్చిన తరువాత 5 లక్షల మంది ప్రయాణికులు వెళ్తున్నారన్నారు. అప్పుడు ఆటోల మీద ప్రభావం పడలేదా..? ఓల, ఉబర్ వాళ్ళు మొదలైన తరువాత ప్రభావం పడ లేదా..? ఒక పరిణామం జరిగినప్పుడు ఇంకో పరిణామం మీద ప్రభావం పడుతుందని.. ఆ ప్రభావం పడకుండా సూచనలు చేయాలని.. అవహేళన మీద వీడియోలు ఎవరు సృష్టిస్తే వారి మీద చర్యలు తీసుకోవాలన్నారు.. షూటింగ్ లు చేసి పెట్టే వీడియోలాపై చర్యలు తీసుకోవాలని పోలీస్ యంత్రాంగాన్ని కోరారు.

# సబితా వర్సెస్ రేవంత్

(మొదటి పేజీ తరువాయి)

2019లో మల్కాజిగిరిలో పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ కోరిందని, మల్కాజిగిరి నుంచి పోటీ చేస్తే గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని సబితా హామీ ఇచ్చారని, కాంగ్రెస్ తనని అభ్యర్థిగా ప్రకటించిన వెంటనే బిఆర్ఎస్‌లో సబితా చేరారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. తాను చెప్పింది నిజమో కాదో సబితక్క గుండె మీద చేయి వేసుకుని చెప్పాలని నిలదీశారు. అధికార కోసం కాంగ్రెస్‌ను వదిలి బిఆర్ఎస్‌లో చేరి మంత్రి పదవి తీసుకున్నారని ధ్వజమెత్తారు. తమ్ముడిగా తనని సబితక్క మోసం చేశారని కాబట్టే కెటిఆర్‌ను నమ్మవద్దని చెప్పానన్నారు.తెలంగాణలో అసెంబ్లీ సమావేశాలు వాడీవేడిగా సాగుతున్నాయి. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు, కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు మధ్య ఒక మినీ యుద్ధమే నడిచింది. ఈ క్రమంలో.. అసెంబ్లీలో సీఎం రేవంత్ రెడ్డి మీడియాతో చిట్‌చాట్‌లో భాగంగా కొన్ని విషయాలను పంచుకున్నారు. మోసం అనే పదానికి ప్రత్యామ్నాయం సబిత అని భట్టి చెప్పారని సీఎం తెలిపారు. సబితక్క కోసం ప్రచారానికి పోతే తన మీద కేసులయ్యాయని సీఎం గుర్తుచేసుకున్నారు. అక్కల మాటలు నమ్మి నేను మోసపోయానని కేటీఆర్‌కు చెప్పానని, వాళ్ళ పేర్లు చెప్పలేదుగా అని అన్నారు. తనను కాంగ్రెస్‌లోకి రమ్మని చెప్పిన సబిత అక్క తనకు అండగా ఉండాల్సింది పోయి పార్టీ మారిందని, తాను మాట్లాడిన దాంట్లో అన్ పార్లమెంట్ భాష లేదని, తాము అసెంబ్లీని డెమోక్రటిక్‌గా నడుపుతున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. ఇంకా చాలా విషయాలను సీఎం రేవంత్ రెడ్డి పంచుకున్నారు. ఆ విషయాలు ఆయన సభలో చాలా టైం ఇచ్చినా... అవకాశం ఇవ్వలేదు అంటు న్నారు.. సబితక్కకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇచ్చాము.. అక్క వ్యక్తిగతంగా మాట్లాడినందుకే, నేను మిగతాది పూర్తి చేసిన.. కేసీఆర్, హరీష్ ఎందుకు దుమ్మాకొట్టారు... సబితక్క ఇంత ఆవేదన చెందితే కేసీఆర్, హరీష్ రావులు సభలోకి రావాలిగా, మాట్లాడాలి గా.... కేటీఆర్, హరీష్ రావులు మేమే చాలు అన్నప్పుడు, ప్రతిపక్ష నాయకుడిగా కేసీఆర్‌ను తీసేయ్యండి.. అసెంబ్లీలో ఇంత చర్చ ఉమ్మడి రాష్ట్రంలో కూడా జరగలేదు... నేను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్, తెలంగాణలో ఎమ్మెల్యేగా ఉన్నాను.. కానీ ఇప్పుడు నడుస్తున్న అసెంబ్లీ డెమొక్రసీగా నడుస్తోంది.కేంద్ర ప్రభుత్వ బడ్జెకు అనుబంధంగా రాష్ట్ర బడ్జెట్ ఉంటుంది.. సభలో సస్పెన్షన్ ఉండొద్దన్నదే మా ఆలోచన.. అవసరాన్ని బట్టి ఎమ్మెల్యేల సభ్యత్వం కూడా రద్దు కావొచ్చు.. గతంలో కోమటి రెడ్డి, సంపత్ కుమార్ సభ్యత్వాలు రద్దు చేశారు. దేనికైనా సమయం సందర్భాన్ని బట్టి ఉంటుంది.. మేము ఇంకా మార్షల్స్‌ను కూడా వాడటం లేదు.. ఈ మధ్యలో నాతో కలిసి 10 నుంచి 12 మంది బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు టీ తాగారు.. కలవడం, టీ తాగడం అనేది రాజకీయాలకు సంబంధం లేదు.. పొత్తులో ఎంతో మంది సీట్లు కోల్పోయారు.. అందులో భాగంగానే సబితక్క కొడుకుకు టికెట్ రాకపోవచ్చు..అని అన్నారు.

# తెలంగాణలో రైతు రుణ మాఫీ

**- హర్షం వ్యక్తం చేస్తూ ఎక్స్‌లో రాహుల్ పోస్ట్**

**తెలంగాణ వీణ/న్యూఢిల్లీ,జులై 31:** తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై రాహుల్ గాంధీ హర్షం వ్యక్తం చేశారు . ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు. 'తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణ మాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైపు బీజేపీ దేశ వ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్‌పీకి చట్టబద్దత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృషి చేస్తుంది. ఎఔఆఎం కూటమి భారత దేశ రైతులకు ఓ÷ూఖ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుందని ఎక్స్‌లో రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఎన్నికల హామీలో భాగంగా రైతు రుణాలు మాఫీ చేస్తామని కాంగ్రెస్ నాయకత్వం ప్రకటించిన విషయం తెలిసిందే. ఆ హామీకి కట్టుబడి.. ప్రభుత్వం ఏర్పాటైన తరువాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు రుణమాఫీ పక్రియను ప్రారంభించారు. ఎన్నికల సమయంలో హామీ ఇచ్చినట్లుగా రూ. 2 లక్షల వరకు ఉన్న పంట రుణాలను విడతల వారీగా మాఫీ చేస్తామని అన్నారు. అన్నట్లుగానే తొలి విడత రుణమాఫీ పక్రియను జులై 18న ప్రారంభించింది రాష్ట్ర ప్రభుత్వం. తొలి విడతలో రూ. 1 లక్షల వరకు ఉన్న పంట రుణాలు మాఫీ చేశారు. అర్హులైన 11.50 లక్షల మంది రైతుల ఖాతాల్లో రూ. 6,098 కోట్లు జమ చేశారు. రెండో విడతలో భాగంగా 6,40,223 మంది రైతులకు రూ. 6190.01 కోట్లు విడుదల చేశారు. మొత్తం రెండు విడతల్లో కలిపి రాష్ట్ర వ్యాప్తంగా 17.75 లక్షల మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో రూ. 12,224 కోట్లు జమ చేసి రైతు రుణాలు మాఫీ చేసింది రాష్ట్ర ప్రభుత్వం. ఆగష్టు 15వ తేదీ నాటికి రూ. 2 లక్షల వరకు ఉన్న రుణాలను మాఫీ చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.



# రేవంత్‌కు కెసిఆర్ ఫోబియా

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్.. భగీరథ నల్ల నీళ్లలో కేసీఆర్.. పాలమూరు జలధారల్లో కేసీఆర్.. సీతారామ ఎత్తిపోతల్లో కేసీఆర్.. గురుకుల బడిలో కేసీఆర్.. యాదాద్రి గుడి యశస్సులో కేసీఆర్.. విరజిమ్మే విద్యుత్ వెలుగుల్లో కేసీఆర్.. మెడికల్ కాలేజీల వైద్య విద్య విప్లవంలో కేసీఆర్.. కలెక్టరేట్ భవనాల కాంతుల్లో కేసీఆర్.. కమాండ్ కంట్రోల్ సెంటర్ హైట్స్‌లో కేసీఆర్.. మీరు కూర్చున్న సచివాలయపు సౌధ రాజసంలో కేసీఆర్.. టీ హబ్, టీ వర్క్స్, వీ హబ్ సృజనలో కేసీఆర్.. వ్యూహాత్మక రహదారుల దర్జాలో కేసీఆర్.. ప్రపంచంలోని అతి పెద్ద అంబేద్కర్ విగ్రహ మెరుపుల్లో కేసీఆర్.. అమర దీపం ఆశయల్లో కేసీఆర్.. అని కేటీఆర్ పేర్కొన్నారు. శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లుపై చర్చ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ విమర్శలు గుప్పించే ప్రయత్నం చేశారు.ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభినందించడం కాదు.. అభిశంసించాలి అని కేటీఆర్ ధ్వజమెత్తారు. ఎందుకు ఈ ప్రభుత్వాన్ని అభినందించాలని కేటీఆర్ నిలదీశారు. చక్కటి బ్జడెట్ ప్రవేశపెట్టాం.. మమ్మల్ని అభినందిస్తారేమో అని అనుకున్నట్టు భట్టి విక్రమార్క మాట్లాడుతున్నారు. ఎందుకు అభినందించాలి..? ఏం చూసి అభినందించాలి..? ఆరు నూరైనా ఆరు గ్యారెంటీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పి మాట తప్పినందుకు అభినందించాలా..? డిక్లరేషన్లకు దిక్కు మొక్కు లేకుండా చేసినందుకు అభినందించాలా.? 420 హామీలను తుంగలో తొక్కినందుకు అభినందించాలా..? అభినందించడం కాదు మిమ్మల్ని అభిశంసించాలి. మన దగ్గర రీకాల్స్ సిస్టం లేదు కాబట్టి ఈ రాష్ట్ర ప్రజలు నాలుగేండ్లు భరించాలి తప్ప మరో మార్గం లేదు. ఎన్నో హామీలు, వాగ్దానాలు ఇచ్చి మరిచారు. అరచేతిలో వైకుంఠం చూపించి, నానా మాటలు చెప్పి అధికారంలోకి వచ్చారు. వాటిని చేయలేక ఇప్పుడు ఇబ్బంది.పడుతున్నారు. మార్పు రావాలి కాంగ్రెస్ రావాలి అని స్లోగన్‌తో యాడ్స్ చేశారు. ఈ మార్పు మార్పు అనే దానికి పల్ల దుర్గయ్య అనే కవి మంచి పద్యం చెప్పారు. ఈ కాంగ్రెస్‌కి ఆ పద్యం సరిగ్గా సరిపోతుందని తెలుపుతూ కేటీఆర్ ఆ పద్యాన్ని సభలో చదివి వినిపించారు.

# వయనాడ్ విపత్తులో 163కు చేరిన మృతులు

- **కొనసాగుతున్న సమాయక చర్యలు**
- **ఆనవాళ్లు లేకుండా పోయిన పలు గ్రామాలు**

**తెలంగాణ వీణ/తిరువనంతపురం,జులై 31:** వయనాడ్ ప్రకృతి విపత్తులో కొందరు సురక్షితంగా బయటపడి మంగళవారం వేకువజామున జరిగిన విధ్వంసాన్ని గుర్తు చేసుకొని వణికిపోతున్నారు. కేరళలోని వయనాడ్‌లో కొండ చరియలు విరిగిపడిన ఘటనలో మృతుల సంఖ్య అంతకంతకూ పెరుగుతోంది. ఇప్పటివరకు 163 మంది చనిపోయినట్లు కేరళ వైద్యారోగ్య శాఖ బుధవారం ఉదయం తెలిపింది. మరో 91 మంది గల్లంతైనట్లు అధికారులు వెల్లడించారు. ఈ ప్రమాదంలో గాయపడిన సుమారు 191 మంది ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. వయనాడ్‌లో విపత్తు నిర్వహణ బృందాలు, సైనికులు సహాయక చర్యలు కొనసాగిస్తున్నారు. కేరళలోని వయనాడ్ జిల్లా మెప్పడి, మండక్కై, చూరాల్‌మల, అట్టామల, నూల్‌పుజా గ్రామాల్లో సోమ, మంగళవారాల్లో భారీ వర్షాలు బీభత్సం సృష్టించాయి. కొండ చరియలు విరిగిపడి గ్రామాల ఆనవాళ్లు లేకుండా పోయాయి. వందల ఇళ్లు నేలమట్టమయ్యాయి. వందల మంది బురద మట్టిలో కూరుకుపోయారు. మరోవైపు ఈ గ్రామాల్లోని టీ, కాఫీ తోటల్లో పనిచేసే 600 మంది వలస కూలీల ఆచూకీ దొరకడం లేదని సమాచారం. సోమవారం అర్ధరాత్రి సమయంలో గ్రామస్థులంతా నిద్రలో ఉండగా ఒక్కసారిగా కొండ చరియలు విరిగిపడ్డాయి. దీంతో కొండ ప్రాంతం విధ్వంసమైంది. ఇళ్లన్నీ నేలమట్టమయ్యాయి. బురద మట్టిలో కూరుకుపోయిన గ్రామస్థులు ఆ మట్టిలోనే కలిసిపోయారు. తొలుత మండక్కై ప్రాంతంలో కొండచరియలు విరిగిపడ్డాయి. సమాచారమందుకున్న సహాయక సిబ్బంది వెంటనే అక్కడకు వెళ్లి సహాయక చర్యలు చేపట్టారు. కొంత మంది బాధితులను సమీపంలోని చూరాల్‌మలలోని వెల్లారిమల పాఠశాలవద్ద ఏర్పాటు చేసిన సహాయక శిబిరానికి పంపించారు. మంగళవారం తెల్లవారు జామున 4.10 గంటలకు ఈ పాఠశాల సమీపంలో మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. దీంతో శిబిరం సహా చుట్టుపక్కల ఇళ్లు, దుకాణాలు బురదలో కూరుకుపోయాయి. అనేక వాహనాలు అందులో ఇరుక్కుపోయాయి. చూరాల్‌మల గ్రామంలోని కొంత భాగం తుడిచి పెట్టుకుపోయింది. మండక్కైలో మంగళవారం మధ్యాహ్నం మరోసారి కొండచరియలు విరిగిపడ్డాయి. ఎక్కడి వెళ్లాలో కూడా తెలియలేదు. మేడపై నుంచి ఆ భయానక దృశ్యాలు చూస్తూ వణికిపోయారు సుదర్శన్, వాళ్ల అమ్మ. సాయం చేసేందుకు కూడా వాళ్లకు ఎవరూ కనిపించలేదు. సాయం కోసం ఎదురు చూడటం.. వరద వస్తే కొట్టుకుపోవడంతో తప్ప వేరే దారి వాళ్లకు లేదు. 'చూరల్‌మల నది మా ఇంటి వెనుక 400 మీటర్ల దూరంలో ప్రవహిస్తుంది. మా ఇంటి చుట్టూ నదీ ప్రవాహమే కనిపించింద. ఇరుగు పొరుగు ఇళ్లు నీటిలో కొట్టుకు పోతున్నాయి. అప్పుడు మా అమ్మతో ఒకటే చెప్పాను. 'ఈ ప్రపంచంలో మనకు నూకలు చెల్లాయని... తర్వాత మన ఇల్లే కొట్టుకుపోవచ్చని అన్నాను.'అని సుదర్శన గుర్తు చేసుకున్నాడు. చుట్టుపక్కల ఇళ్లు కొట్టుకుపోతున్నా.. సుదర్శన ఇల్లు మాత్రం ప్రకృతి విధ్వంసాన్ని తట్టుకొని నిలబడింది. మొత్తం మూడుసార్లు కొండచరియలు విరిగిపడినా వాళ్లు సురక్షితంగా బయటపడ్డారు. వారికి సమీపంలో ఉంటే ఓ కుటుంబంలోని 11 మంది సభ్యులు కనిపించకుండా పోయారు. తను ప్రమాదంలో ఉంటున్న సుదర్శన కొందరిని రక్షించగలిగాడు. సాయం చేయాలని కేకలు వేసిన వారి ఇంటిపైకి నిచ్చెనతో వెళ్లి వారిని తన ఇంటి డాబాపైకి తీసుకొచ్చాడు. ఇలా 20 మందిని రక్షించాడు. సుదర్శన ఇంటితోపాటు జీవనోపాధి అయిన జీపు కూడా పోయింది. ఇప్పుడు లైఫ్‌ను మొదటి నుంచి స్టార్ట్ చేయాలని సుదర్శన్ అంటున్నాడు.



తెలంగాణ వీణ
తెలంగాణ వీణ ద్వారా జన్మదిన, వివాహ, షష్టిపూర్తి, పదవీ విరమణ, వ్యాపార, ఉద్యోగ, లీగల్ నోటీసులు, బహిరంగ ప్రకటనలు మరియు ఏ ఇతర ప్రకటనలైనా సంప్రదించండి 8328209811

తెలంగాణ వీణ
నిజం నిగ్గు తేల్చడం..
# జనరల్
గురువారం 01 ఆగస్టు 2024

## షిఫ్ట్ కారులో వచ్చి షిఫ్ట్ చేశారు... పందెం కోళ్ల దొంగల అరెస్ట్...

**- పెద్దపల్లి ఏసీపీ కృష్ణ**

**తెలంగాణ వీణ/పెద్దపల్లి:** కోళ్లను దొంగలించే ముఠా గుట్టు రట్టు చేశారు పోలీసులు. జిల్లాలోని కాట్నపల్లిలో ఇటీవల చోరీకి గురైన పందెం కోళ్లను ఎత్తుకెళ్లిన ముగ్గురిని అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా పెద్దపల్లి ఏసీపీ జి కృష్ణ మీడియా సమావేశం ఏర్పాటు చేసి నిందితుల వివరాలను వెల్లడించారు. రెండు తెలుగు రాష్ట్రాలలో కోళ్లను దొంగలిస్తున్న ఈ ముఠా నాటు కోళ్లు, పందెం కోళ్లను చోరీ చేస్తున్నారు. మార్కెట్లో మంచి ధర పలికే కోళ్ల ఆచూకి కోసం పగలు రెక్కి చేసి రాత్రి పూట వాటిని ఎత్తుకెళ్తారు. ఈ నెల 26న జిల్లాలోని సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కాట్నపల్లిలో చీటి సతీష్ కు చెందిన 20 కోళ్లను ఎత్తుకెళ్లారు. నిందితులను ఏపి7 ఏవి 7659 అనే నెంబరు గల కారుతో పాటు 22 కోళ్లను



రికవరీ చేశారు. ఏపీలోని కంచికచర్ల మండలం పరిటాలకు చెందిన మేచర్ల యేసు బాబు (38)పై ఏపీలోని వివిధ పోలీస్ స్టేషన్లలో కోళ్లను ఎత్తుకెళ్లిన ఐదు కేసులు ఉన్నాయన్నారు. గ్యార విష్ణు(26)పై రెండు కేసులు, మేచర్ల కిషోర్(38)పై ఏడు కేసులు ఉన్నాయి. కాట్నపల్లి నుండి కోళ్ల దొంగతనం చేసిన కేసులో ఈ ముగ్గురిని అరెస్ట్ చేశారు. వీరంతా కూడా జల్సాలకు అలవాటు పడి కోళ్లను దొంగలించడమే వృత్తిగా పెట్టుకున్నారని పోలీసుల విచారణలో తేలింది. **కోళ్ల కోసం షిఫ్ట్ కారు...** నిందితులు కోళ్లను దొంగలించేందుకు ప్రత్యేకంగా ఓ కారులోనే సంచరిస్తున్నారు. పగలంతా రెక్కి నిర్వహించి అర్ధరాత్రి వేళల్లో మార్కెట్ లో ధర పలికే కోళ్లను ఎంచుకుని వాటిని ఎత్తుకెల్తుంటారు. ఏపీలో సంక్రాంతి సమయంలో జరిగే పందెం కోళ్లను పోషకాలతో యజమానులు పెంచి పోషిస్తుంటారు. ఈ కోళ్లను దొంగలించినట్టయితే ధర కూడా బాగా పలుకుతుందని భావించిన ఈ ముఠా ఎక్కువ ధర పలికే కోళ్ల ఆచూకి దొరకబట్టేందుకు పగటిపూట అన్వేషణ చేస్తారు. అర్థారాత్రి సమయంలో వాటిని అదే కారులో ఎత్తుకెళ్తుంటారు.

## కమాన్ పూర్ ఇంచార్జి ఎంపీడీవోగా సురేష్..!



**తెలంగాణ వీణ/కమాన్ పూర్, జులై 31:** కమాన్ పూర్ ఇంచార్జి ఎంపీడీవోగా మండల పర్యవేక్షణ అధికారి సురేష్ ను నియమిస్తూ ఉత్తర్వుల కాఫీని జడ్పి సీ.ఈ.వో నరేందర్ అందజేస్తూ బాధ్యతలు అప్పగించారు. అనంతరం జడ్పి సీ. ఈ. వో . నరేందర్ మాట్లాడుతూ.. మండలంలోని సమస్యల పరిష్కారించే విధంగా చర్యలు చేపడుతూ.. అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేలని సూచించారు. ఉద్యోగులు అందరు అంకిత భావంతో విధి నిర్వాహణ బాధ్యతలను నిర్వహించాలని సూచించారు. ప్రతి రోజు గ్రామాల్లో క్రమం తప్పకుండా పారిశుధ్య నిర్వాహణ చర్యలు చేపట్టాలని సూచించారు. అలాగే ఇంచార్జి ఎంపీడీవో గా బాధ్యతలు చేపట్టిన పర్యవేక్షణ అధికారి సురేష్ కు తోటి ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే సమస్యలను పరిష్కరించాలి

**- సీఎం రేవంత్ రెడ్డికి తెలంగాణ అనాథ హక్కుల అధ్యక్షులు వెంకటయ్య విజ్ఞప్తి**

**తెలంగాణ వీణ/హైదరాబాద్, జూలై 31:** తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల అనాథలకు సంబంధించిన అన్ని పెండింగ్ ఫైళ్లతో పాటు కొత్త కొన్ని డిమాండ్లని కలిపి అన్నింటిని ఇప్పుడు జరుగుతున్న అసెంబ్లీ సెషన్లోనే మంజూరు చేసి ఆదుకోవాలని తెలంగాణ అనాథ హక్కుల సంరక్షణ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు బొక్క వెంకటయ్య సీఎం రేవంత్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు బుధవారం సీఎంతో పాటు చీఫ్ సెక్రటరీ, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ కమిషనర్, డీజీపీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని జిల్లాలలో ఉంటున్న అనాథల హక్కులకు, వారి ప్రాణాలకు, వారి వంశపరంగా వచ్చిన, వారి సమస్యలపైన తాను దాదాపు 2000 సం. నుండి శాంతియుతంగా ఉద్యమాలు చేసి అనేక జీఓలని ప్రభుత్వం ద్వారా తీయించి వారికి రక్షణ కల్పిస్తున్నానన్నారు. గత సీఎం కెసిఆర్ తేది 24.06.2015 సం.లో ఒక సబ్ కమిటి వేసి ఈరోజు, రేపు అంటూ అనేక మీటింగ్స్ పెట్టి దేశంలోనే ఎక్కడ లేని విధంగా ప్రత్యేక బడ్జెట్, ప్రత్యేక స్కూల్లు, ప్రత్యేక కాలేజిలు, ప్రత్యేక క్యాంపస్ లు ఏర్పాటు చేస్తామని చెప్పి దాదాపు 9 సం.లు ఏమీ చేయలేదన్నారు. కావున ప్రస్తుత సీఎం రేవంత్ రెడ్డి



హాయాంలో ఐనా పెండింగ్లో ఉన్న ఫైల్స్, కొన్ని అనాథల కొత్త డిమాడ్స్ పై దయతలచి నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. చాలాచోట్ల అనాథల్ని మర్డర్లు, మానభంగాలు చేయడమేగాక వారికి వంశ పారంపర్యంగా వచ్చిన ఆస్తులని కూడా వారికి దక్కనీయకుండా కబ్జాలు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి భూమి వద్దకు వారు పోతే కొట్టి, తప్పుడు కేసులు పెట్టి రిమాండ్ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనాథలకు సహకరించి అనాథల సమస్యలని ప్రస్తుత అసెంబ్లీ సమావేశాల్లో సభ దృష్టికి తీసుకువెళ్ళి అనాథల అన్ని డిమాండ్లను, సమస్యలను పరిష్కరించి ఆదుకోవాలన్నారు.

## అయిత ప్రకాష్ రెడ్డిని సన్మానించిన బీసీ సంఘం నాయకులు



**తెలంగాణ వీణ/మంథని:** తెలంగాణ స్టేట్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ ఐతా ప్రకాశ్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ బీసీ నాయకులు గోటికార్ కిషన్ జి బుధవారం హైదరాబాదులో కలిసి ఘనంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## పదవి విరమణ సమావేశంలో డిపో మేనేజర్

**తెలంగాణ వీణ/మంథని:** విధుల్లో చేరిన నాటి నుండి సంస్థ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసే ప్రతి ఉద్యోగి కి జీవితంలో పదవీ విరమణ తప్పనిసరని పదవి విరమణ అనంతరం శేష జీవితాన్ని కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా గడపాలని మంథని ఆర్టీసీ బస్ డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ అన్నారు.టిజిఎస్ ఆర్టిసి లో అసిస్టెంట్ డిపో క్లర్కుగా పనిచేస్తున్న ముద్దసాని లక్ష్మీనారాయణ ఎమ్మెల్ నారాయణ బుధవారం పదవీ విరమణ చేశారు.ఈ సందర్భంగా తోటి ఉద్యోగులు ఎమ్మెల్ నారాయణ దంపతులను ఘనంగా సత్కరించి జ్ఞాపికలను అందజేశారు.ఈ సందర్భంగా మంథని ఆర్టీసీ డిపోలో ఏర్పాటు చేసిన సమావేశంలో బస్సు డిపో మేనేజర్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ టీజీఎస్ ఆర్టిసిలో గత 34 ఏళ్లుగా డ్రైవర్ గాఇలాంటి మచ్చ లేకుండా పనిచేసి ఏడీసీగా పదోన్నతి పొంది మంథని డిపోలోనే పనిచేస్తూ ఎమ్మెల్ నారాయణ అందరి




మన్ననలు పొందారని కొనియాడారు. ఎంతో పని ఒత్తిడీతో విధులు నిర్వర్తించిన ఎలాంటి రిమార్క్ లేకుండా పదవి విరమణ చేయడం గొప్ప విషయం అని అన్నారు.తనకు కేటాయించిన విధుల పట్ల నిబద్ధతో పనిచేశా రని తోటి సిబ్బందితో స్నేహభావంగా ఉంటూ క్రమ శిక్షణతో విధులు నిర్వహించారన్నారు. ప్రజలను సురక్షితంగా గమ్యాలకు చేర్చేందుకు ఆర్టీసీ ఉద్యోగులు తమ ఆరోగ్యాన్ని కూడా లెక్క చేయక పనిచేస్తారని ఆయన అన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఏంజెల్, సూపరెండెంట్ ప్రసన్న కుమార్, హెడ్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు, ఎల్ హెచ్ శ్రీనివాస్, విటిపిఐఎస్ దండే సదానందం, ఏడీసీలు డిఎస్ రావు,ఎస్ రాజేందర్, ఎస్డీఐ గోపాల్, కార్మికులు కేకే రెడ్డి,వేల్పుల వెంకటస్వామి,దుబ్బాక దేవేందర్,ఎస్ ఎస్ నారాయణ, ఈసంపల్లి మల్లయ్య, పంజాల కుమార్, గుర్రాల కృష్ణ, ఈ రవికుమార్, ఆర్ మొండయ్య, ఈ శ్రీనివాసు లతోపాటు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


## "మెట్ పల్లి" ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బదిలీ




**తెలంగాణ వీణ/కోరుట్ల, జులై 31:**జగిత్యాల జిల్లా మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బూర్ల చంద్ర శేఖర్ బదిలీపై కరీంనగర్ పట్టణంలోని ఎస్ ఆర్ ఆర్ డిగ్రీ కళాశాలకు బుధవారం రోజున "రిలీవ్ " అయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మెట్ పల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ గా పని చేయటం వల్ల అపారమైన అనుభవం కలిగిందని,ఈ కళాశాలలో సిబ్బంది "టీమ్ వర్క్" తో పని చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంచార్జీ ప్రిన్సిపాల్ కే.వేంకయ్య,అసిస్టెంట్ ప్రొఫెసర్లు బిల్ల రాజేందర్, మనోజ్ కుమార్ లతో పాటు సిబ్బంది పాల్గొన్నారు.అదే విధంగా ఈ కళాశాల నుంచి రికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్న సముద్రాల అన్వేష్ కోరుట్లకు బదిలీ కాగా, ఆఫీసు సబార్డినేట్ గా పని చేస్తున్న భూ లక్ష్మి జగిత్యాలకు బదిలీ అయ్యారు.

## అదనపు కలెక్టర్ ఆదేశాలతో నీటిని తొలగించిన డిఎల్పిఓ

**తెలంగాణ వీణ/మంథని:** మంథని మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలో గల వేంపాడు ప్రాథమిక పాఠశాల ప్రాంగణంలో చెరువుల మరిపించే విధంగా నిల్వ ఉన్న వర్షపు నీటిని మంథని డివిజన్ పంచాయతీ అధికారి సతీష్ ఆధ్వర్యంలో మండల ఎంపీడీవో మండల పంచాయతీ అధికారులు పాఠశాలను సందర్శించి వర్షపు నీటిని తొలగించారు.జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు డిఎల్పిఓ తో పాటు అధికారులు తరలివెళ్లి వర్షపు నీటిని పాఠశాల ప్రాంగణంలో తొలగించి బ్లీచింగ్ పౌడర్ పిచుకారి చేసి విద్యార్థినీ విద్యార్థులకు ఎలాంటి రోగాలు రాకుండా తగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే పాఠశాల ప్రాంగణంలో ఉన్న నీటి సంపును శుభ్రపరచి బ్లీచింగ్ పౌడర్ ను పిచికారి చేశారు.ఈ విద్యా సంవత్సరానికి పాఠశాలలో విద్యార్థులు లేనందున మూసి వేయబడింది.ఈ విద్యా సంవత్సరానికి విద్యార్థిని విద్యార్థులు లేనందున పాఠశాలను మూతపడిన పాఠశాలగా గుర్తించారు.ఈ పాఠశాల ఆవరణ ప్రాంగణం పూర్తిగా పొలాల మధ్యలో లోతట్టు ప్రాంత ంలో ఉన్నందున పాఠశాలకు విద్యార్థినీ విద్యార్థులు విద్యను అభ్య సించేందుకు రావడంలేదని ఆరోప ణలు ఉన్నాయి.ఈ విషయంపై ఉన్నతాధికారులు స్పందించి పాఠశాలను కొనసాగే విధంగా చర్యలు తీసుకోవాలనిగ్రామస్తులు కోరారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి తో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు..



## ఆశ వర్కర్ల సమస్యలపై ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడడం విడ్డురం..

**తెలంగాణ వీణ/కోరుట్ల, జులై 31:**పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి రాములు నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహ్మద్ రయిస్ విలేకరులతో మాట్లాడుతూ ఎమ్మెల్యే సంజయ్ ఆశ వర్కర్ల సమస్యలపై మాట్లాడడం విడ్డురంగా ఉందన్నారు. కరోనా సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి సేవలు అందించిన ఆశ వర్కర్లకు ఆ సమయంలో అప్పటి ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు గాని..ప్రస్తుత ఎమ్మెల్యే సంజయ్ గాని వారికి ఎలాంటి సహాయం చేయలేదని విమర్శించారు. బీ ఆర్ ఎస్ హయాంలో ఆశా వర్కర్లకు కనీసం ఆదివారం కూడా సెలవు ఇవ్వకుండా వెట్టి చాకిరి చేయించింది నిజం కాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే దివంగత కొమిరెడ్డి రాములు తీసుకున్న చొరవతో వారికి ఆదివారం సెలవు ఇస్తున్నారని దీనిని వర్కర్లు చెప్పిన విషయం గమనించాల న్నారు.వర్కర్ల సమస్యలను కాంగ్రెస్ ప్రభుత్వం పరిష్కరిస్తుందని దీనిపై బీ ఆర్ ఎస్ నాయకులు మాట్లాడడం మానుకోవాలని సూచించారు మరియుగత పది సంవత్సరాల టీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు దానికి నిదర్శనమే ఇటీవల జరిగిన పెద్దపూర్ గురుకుల పాఠశాల సంఘటన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పదిహేను లక్షలు మంజూరు చేయించి అక్కడ స్కూల్ యొక్క మరమ్మత్తులు యుద్ధ ప్రాతపదికన పనులు చేపడుతు న్నరని చెప్పడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఖాజా అజీమ్, బత్తుల ప్రసాద్, పొన్నాల ఎల్లేష్, నగేష్, అలీం, ఆదిల్ మరియు సమీర్‌లు పాల్గొన్నారు.



## బంగారు నంది అవార్డు అందుకున్న గంగపురి వాసి

**తెలంగాణ వీణ/మంథని:** విశ్వ విఖ్యాత ఆర్ట్స్, కల్చరల్ అకాడమీ శ్రీ గౌతమేశ్వర గో సంరక్షణ సమితి సంయుక్త ఆధ్వర్యంలో హైదరాబాద్ త్యాగరాజ గాన సభలో జరిగిన సామాజిక సేవా రంగంలో చేస్తున్న విశిష్ట సేవను గుర్తించి జాతీయ స్థాయి గౌతమి బంగారు నంది అవార్డు మరియు సాహిత్య రంగంలో చేస్తున్న విశిష్ట సేవలు గుర్తించి నేషనల్ ఐకాన్ అవార్డు అందుకున్న గంగాపురి గ్రామానికి చెందిన డాక్టర్ తాటి సమ్మయ్య గౌడ్ ను పలువురు సన్మానించి అభినందించారు.ఈ కార్యక్రమంలో ఏగోళం శంకర్ గౌడ్,ఏగోళం సమ్మయ్య గౌడ్,కెక్కర్ల తిరుపతి,అంబటి నర్సింగ్,శ్రీనివాస్ గౌడ్, తాటి రమేష్ గౌడ్, సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



## రైతు బీమా సద్వినియోగం: ఏఈఓ విష్ణువర్ధన్



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** రైతు బీమా సద్వినియోగం చేసుకోవాలి అని ఏఈఓ విష్ణువర్ధన్ అన్నారు సిద్దిపేట జిల్లా మర్కూక్ మండలం ఎర్రవల్లి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్ విష్ణువర్ధన్ మాట్లాడుతూ రైతులు రైతు బీమా పత్రాలను అందజేసి రైతు బీమా నమోదు చేసుకోవాలని సూచించారు ఆగస్టు 4 వరకు రైతు బీమా పత్రాలు స్వీకరించడం జరుగుతుందని, ప్రతి ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని రైతు మరణానంతరం నామినీకి ఐదు లక్షలు రూపాయలు వచ్చే బృహత్తర పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు,

## బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర నూతన కార్యవర్గం

### - అన్నం బొట్ల రాఘవేంద్ర శర్మ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపిక..



**తెలంగాణ వీణ/లాలాపేట్:** బ్రాహ్మణ సేవా వాహిని నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని లాలాపేటలోని శివాంజనేయ స్వామి దేవస్థానము హాలులో జరిగినది. నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి గారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు వ్యవస్థాప అధ్యక్షులు శేషం రఘు కిరణాచార్యులు పాల్గొనడం జరిగినది. బ్రాహ్మణ సేవా వాహిని సంఘం ఏర్పాటు నుంచి ఎంతో కృషిచేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులకు అనేక సహాయ సహకారాలు అందజేసిన అన్నం బొట్ల రాఘవేంద్ర శర్మ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా ఎంపిక చేశారు. నియామిక పత్రాన్ని మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బ్రాహ్మణ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.ద

## బ్రాహ్మణ సేవా వాహిని రాష్ట్ర నూతన కార్యవర్గం ఎన్నిక

### - భువనగిరి సందీప్ శర్మని రాష్ట్ర సహాయ కార్యదర్శిగా ఎంపిక

**తెలంగాణ వీణ/లాలాపేట్:** బ్రాహ్మణ సేవా వాహిని నూతన రాష్ట్ర కార్యవర్గాన్ని ఆదివారం లాలాపేటలోని శివాంజనేయ స్వామి దేవస్థానము హాలులో జరిగినది. నూతన కార్యవర్గ ఎన్నిక సమావేశానికి మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనతోపాటు వ్యవస్థాప అధ్యక్షులు శేషం రఘు కిరణాచార్యులు పాల్గొనడం జరిగినది. బ్రాహ్మణ సేవా వాహిని సంఘం ఏర్పాటు నుంచి ఎంతో కృషిచేసి తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న బ్రాహ్మణులకు అనేక సహాయ సహకారాలు అందజేసిన భువనగిరి సందీప్ శర్మ రాష్ట్ర సహాయ కార్యదర్శి గా ఎంపిక చేశారు. నియామిక పత్రాన్ని మాజీ మంత్రి సముద్రాల వేణుగోపాల చారి ఆయనకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రాహ్మణ సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని బ్రాహ్మణ సంక్షేమ పథకాలు అందరికీ అందేలా కృషి చేస్తానని అన్నారు.



# యాదగిరిగుట్ట కు ఎన్ని నిధులు కేటాయించారో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమాధానం చెప్పాలి: బీఆర్ఎస్ నాయకులు కర్రె వెంకటయ్య

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:**యాదగిరిగుట్ట కు ఎన్ని నిధులు కేటాయించారో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సమాధానం చెప్పాలి.కనీసం ఎక్క పైసా కేటాయింపు లో కాంగ్రెస్ పార్టీ విఫలమైంది.కేసీఆర్ ప్రభుత్వం రూ. 20 కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి చెస్తే కనీసం ఒక్క రూపాయి కూడా కేటాయించక పోగా.. ఏమీ అభివృద్ధి జరుగలేదని అసెంబ్లీ లో మాట్లాడటం సరైంది కాదుత్వరలో అఖిల పక్షం నాయకులతో పట్టణంలో ధర్నా చేపట్టనున్నట్లు స్పష్టం చేశారు.-అధికారంలోకి వచ్చి ఏమీ అభివృద్ధి చేశారో చెప్పాలని డిమాండ్ చేశారు.కొండ కింద 140 దేవస్థాన సత్రాలు కొల్పోయాయని అసెంబ్లీ లో మాట్లాడాలని వెంటనే సత్రాలను వెలికితీయాలని కోరారు.ఒక్కప్పుడు దేవస్థాన ఉద్యోగులను బదిలీ చేయాలని చెప్పిన ఎమ్మెల్యే బీర్ల ఇప్పుడు మాట మార్చి వారిని గుట్టపైన కొనసాగించాలని కోరడంపై అంతర్యమేంటో చెప్పాలన్నారు.ఉద్యోగుల బదిలీ ఆపేందుకు



ఎమ్మెల్యే రూ. 2 కోట్లు దండుకున్నారని నియోజక వర్గ ప్రజలు కోడై కూస్తున్నారని గుర్తు చేశారు-మాజీ సీఎం కేసీఆర్ రూ. కోట్లు వెచ్చించి గుట్టను ప్రపంచమే గర్వపడే విధంగా అభివృద్ధి చేయడం తో పాటు కొండ చుట్టూ గిరి ప్రదక్షిణ నిర్మించారని, ఇప్పుడు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య షో చేస్తున్నాడని అన్నారు. 100 ఏళ్ళ నుంచే యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవాలయం లో గిరి ప్రదక్షిణలో వివిధ ప్రాంతాల నుంచి పాల్గొంటున్నారని తెలిపారు.-కొత్తగా గిరి ప్రదక్షిణ ను ప్రారంభించామని బీర్ల ఐలయ్య గొప్పలు చెప్పుకోవడం కరెక్ట్ కాదన్నారుగంధమల్ల నిర్మిస్తాం.. తపాసుపల్లి ద్వారా ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలను అందిస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎమ్మెల్యే ఇప్పుడు ప్రజలకు ఏమీ సమాధానం చెప్పుతారో స్పష్టం చేయాలని అన్నారు.8 నెలల్లోనే బీర్ల ఐలయ్య లంచగొండి ఎమ్మెల్యేగా పేరు సంపాదించుకున్నారు అని విమర్శించారు. ఇంత తక్కువ కాలంలో అవినీతి ఆరోపణలు ఎర్కొంటున్న ఏకైన ఎమ్మెల్యే గా బీర్ల ఐలయ్య చరిత్రలో నిలిచిపోతారని స్పష్టం చేశారు.స్వామీ వారితో రాజకీయాలు చేస్తున్న బీర్ల ఐలయ్య పతనం ఖాయమని అన్నారు. స్వామీ వారి సొమ్మును తిన్న ఏ ఒక్కరూ రాజకీయ మనుగడ సాగించిన దాఖలాలు లేవన్నారు.

# అమ్మాయిలు కావాలంటే ఇంటికే పంపిస్తాం

### - కామారెడ్డి లో సెక్స్ వర్కర్ల పోస్టర్లు

**తెలంగాణ వీణ/హైదారాబాద్:** కామారెడ్డి పట్టణంలో కొనసాగు తున్న వ్యభిచారంలో బ్రోకర్లు కొత్త పంథాను ఎంచుకున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేసుకుంటున్నారు. పట్టణంలో విచ్చల విడిగా ఎక్కడ పడితే అక్కడ వ్యభిచారం నిర్వహిస్తున్నారు.నాలుగైదు ప్రాంతాలను అడ్డలుగా మార్చుకొని వ్యాపారం కొనసాగిస్తున్నారు.ప్రస్తుతం డబ్బులిస్తే ఎలాంటి అమ్మాయి కావాలన్నా సప్లై చేస్తున్నారన్న ఆరోపణలు గుప్పు మంటున్నాయి.తాజాగా కామారెడ్డి లో జరుగుతున్న వ్యభిచార నిర్వహణలో కొత్త పద్ధతికి శ్రీకారం చుట్టిన ట్టు గా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది.వివరాల్లోకి వెళ్తే నయా ట్రెండ్..నయా పాలసి కి వ్యభిచార బ్రోకర్లు శ్రీకారం చుట్టారు.గతంలో పలానా చోటకు వెళ్తే ఫలానా వాళ్ళను కలిస్తే కోరుకున్న అమ్మాయి, మహిళ దొరికేది.ప్రస్తుతం ఇప్పుడు ఆ పద్ధతికి స్వస్తి పలికారు.కొత్త ట్రెండ్ ప్రకారం ఇంటికే అమ్మాయిని సరఫరా చేస్తున్నారు.దానికోసం కొత్తగా పంప్లెంట్స్ ముద్రించి వాటిని అక్కడక్కడ అతికిస్తున్నారు.అందులో ఫోన్ నంబర్ కూడా జత చేసి అమ్మాయి కావాల్సిన వారు ఈ నంబర్ ను సంప్రదించాలని పంప్లెంట్ లో పేర్కొనడం గమనార్హం.ఎక్కడుంటే..అక్కడకే అమ్మాయి.పంప్లేంట్ లో పొందపర్చిన మొబైల్ కు ఓ ప్రతినిధి ఫోన్ చేయగా అతని పేరు ట్రూ కాలర్ లో భరత్ అని వచ్చింది.అమ్మాయి కావాలని అడిగితే సరే అంటూ కట్ చేసి,కొద్ది సేపటి తర్వాత మళ్ళీ కాల్ చేశాడు ఆ అమ్మాయిల బ్రోకర్ ఎక్కడికి రావాలని అడిగితే మీరు రావాల్సిన అవసరం లేదు. మీ అడ్రస్ చెప్పండి..అక్కడకే అమ్మాయిని తీసుకొస్తాం అని బదులిచ్చాడు.దీని ప్రకారం కొందరు వెనుకడుగు వేస్తున్నా,మరి కొందరు సరే అంటూ అడ్రస్ చెప్పి అమ్మాయిలను రప్పించుకుంటున్నట్లు తెల్సింది. ఈ తరహా వ్యాపారం ఈ మధ్య కొత్తగా అమలు చేస్తున్నారు.గత 15 రోజుల క్రితం అక్కడక్కడ గోడల పై ,పలు కాలనీల్లో స్టిక్కర్లు కూడా అతికించినట్లు తెల్సింది. కాగా ఈ స్టిక్కర్లు మళ్ళీ చూస్తే కనిపించడం లేదని స్థానికులు వివరిస్తున్నారు.

## బెల్టుషాపుల నివారణకు బస్తీలో ఇంటింటికి అవగాహణ కల్పించిన బస్తీవాసులు





**తెలంగాణ వీణ/తార్నాక:** మాణికేశ్వరీనగర్ బస్తీలో బెల్టుషాపుల నివారణ కోసం బస్తీవాసులు ఏకమయ్యారు. బుధవారం పార్టీల కతీతంగా బస్తీ కమిటీ ఆద్వర్యంలో బస్తీలో యువకులు, పెద్దలు కలిసి బెల్టుషాపులు నిర్వహిస్తున్న వారి వద్దకు వెళ్లి ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా బెల్టుషాపులు నడుపవద్దని, అయినా నడిపించినచో బస్తీవాసులందరం మీ పై పోలీస్ స్టేషన్, ఎక్సైజ్ స్టేషన్లలో ఫిర్యాదు చేస్తామని హెచ్చరించారు. అనంతరం బస్తీలో అందరు సమావేశంమై మాట్లాడుకున్నారు. బస్తీలో బెల్టుషాపులు, గంజా, డ్రగ్స్ వంటి కొందరు తీసుకోవడంతో మత్తులో బస్తీలో గొడవలకు పడుతున్నారని, మత్తులోనే యువకులు ఆత్మ హత్యలకు కూడా పాల్పడుతుండం ఎంతో ఆందోళన కల్గిస్తుందన్నారు. బస్తీవాసులందరు కలికట్టుగా ఉండి బెల్టుషాపులు, డ్రగ్స్ కు బానిసలు కాకుండా యువతను రక్షించుకోవాలని ముక్త కంఠంతో ఒకటయ్యారు. అసాంఘీక కార్యక్రమాలకు ఎవరు పాల్పడినా వెంటనే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయాలని విజ్ఞప్తి చేశారు.

## జవహర్ నగర్ కార్పొరేషన్ 12వ డివిజన్‌లో శ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట తేదీ ఖరారు

**తెలంగాణ వీణ/మేడ్చల్ - మల్కాజ్గిరి జిల్లా,జులై 31:**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 12వ డివిజన్ శ్రీరామ్ నగర్ కాలనీలో శ్రీ పోచమ్మ తల్లీ ఆలయ నిర్మాణ కార్యక్రమం లో భాగంగా పంతులు విచ్చేసి విగ్రహ ప్రతిష్ట కొరకు తేదీ ఆగష్టు 28, ని ఖరారు చేయడం జరిగింది. కార్పొరేటర్ సతీష్ కుమార్ మరియు సాంబయ్య గౌడ్ లు పి సి డబ్ల్యూ న్యూస్ తో మాట్లాడుతు ఈ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమనికి ప్రజలందరు ఆహ్వానితులే కనుక పెద్ద ఎత్తున పాల్గొనాలని అలాగే ప్రతి ఒక్కరు తమ వంతుగా గుడి నిర్మాణంలో భాగస్వామ్యులై పాలుపంచుకోవాలని ఆ పోచమ్మ తల్లి ఆశీస్సులు పొందాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు సాంబయ్య గౌడ్ స్థానిక కార్పొరేటర్ మునిగల సతీష్ కుమార్ ( గౌరవ అధ్యక్షులు), కార్యదర్శి ప్రతాప్ సారి కోశాధికారి లక్ష్మణ్ వైస్ ప్రెసిడెంట్ సత్యనారాయణ వైస్ ప్రెసిడెంట్ సుశీల బాబు అడ్వైజర్ శ్రీనివాస్,దున్నపోతుల యాదగిరి,సంపత్ యాదవ్,భాను కృష్ణ,రాధా కృష్ణ,ప్రసాద్,శ్రీకాంత్,లక్ష్మి యాదవ్, ప్రభావతి, విజయ,సాయి,తదితరులు పాల్గొనడం జరిగింది.



## మెదక్ పాలిటెక్నిక్‌లో సివిల్ ఇంజనీరింగ్‌లో సీటు పొందిన నిరుపేద విద్యార్థి కే. అంజలి

తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :మర్కూక్ మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో 2023 24 విద్యా సంవత్సరము లో పదవ తరగతి పూర్తి చేసుకుని, పాలిటెక్నిక్ ప్రవేశ పరీక్ష రాసి మెదక్ పాలిటెక్నిక్ లో సివిల్ ఇంజనీరింగ్ లో సీటు పొందిన నిరుపేద విద్యార్థి కే. అంజలి ఫీజు చెల్లించలేక ఇబ్బంది పడుతన్న విషయం తెలుసుకున్న మర్కూక్ పాఠశాల ఉపాధ్యాయ బృందం తమవంతు సహాయముగా ఆ అమ్మాయికి ఎనిమిది వేల రూపాయలు ఆర్థిక సాయం అందించి కళాశాలలో చేరడానికి సహాయం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులు కర్రోల్ల బిక్షపతి ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలియజేశారు. విద్యార్థి అంజలి మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచిన ఉపాధ్యాయినీ ఉపాధ్యాయుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా కష్టపడి చదివి ఇంజనీరింగ్ పూర్తి చేస్తానని సంతోషంతో వ్యక్తం చేసింది. విషయం తెలుసుకున్న గ్రామ తాజా మాజీ సర్పంచ్ భాస్కర్ విద్యార్థి అంజలికి శుభాకాంక్షలు తెలియజేస్తూ తాను కూడా విద్యార్థికి తోచినంత తమ వంతు సహాయం చేస్తానని తెలిపారు. అదే విధంగా పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులకు ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి వెంకటేశం ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పి భుజాత, సిహెచ్ నరహరి ప్రసాద్, సిహెచ్ రమేష్ ,పి పద్మా రెడ్డి, ఏ . నాగేశ్వరరావు ఆర్. శ్రీనివాసరావు, లయన్ ఏం రమణారావు,యు. గణేష్, ఎం. సిద్దయ్య , ఫౌజియా మేడం, మాధవి మేడ , పి బుచ్చయ్య మునీర్, శ్రీలత, సిఆర్పి నాయక్ గారలు పాల్గొన్నారు. అదేవిధంగా పాఠశాల నుండి బదిలీపై వెళ్లిన జి లావణ్య మేడం ఎస్ భ్రమరాం మేడం కూడా ఆర్థిక సహాయం అందించారు.





# చేపల మార్కెట్‌ను పరిశీలించిన చైర్మన్ మెట్టు సాయి

**తెలంగాణవీణ/కూకట్ పల్లి:** తెలంగాణ ఫిషర్మెన్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయి కుమార్,బుధవారం కూకట్ పల్లి కేపీహెచ్ బి కాలనీ పోస్ట్ ఆఫీస్ క్వార్టర్స్ పక్కన, చైతన్య ఫుడ్ కోర్ట్ సమీపంలోని ఫిష్ మార్కెట్‌ను సందర్శించారు. కార్పొరేషన్ చైర్మన్ ఫిష్ మార్కెట్ లోపల తిరుగుతూ,వ్యాపారుల వారి సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది ,ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, బయట వారు కొంతమంది డబ్బులు వసూలు చేస్తున్నారని తెలిసిందని , దీన్ని ఎట్టి పరిస్థితుల్లో సహించబోమని, ఎవరైనా డబ్బులు వసూలు చేస్తే, వారికి శిక్షపడేలా చేస్తామని తెలిపారు, వారం రోజుల్లో న్యాయబద్ధమైన కమిటీలను ఏర్పాటు చేస్తామని మీడియా ముఖంగా తెలియజేస్తున్నానని తెలిపారు, ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం, కూకట్పల్లి మాజీ అధ్యక్షులు శేరి సతీష్ రెడ్డి,



మాజీ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, సంజీవరావు, రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి పుష్పా రెడ్డి, డివిజన్ ప్రెసిడెంట్ ప్రవీణ్ కుమార్, కృష్ణ రాజ్ పుత్, మేకల మైకేల్, దిండి అరవింద్ రెడ్డి, రేష్మ,



సంధ్యారాణి ,రజిత, గంధం రాజు, శివ చౌదరి, మల్లీ, రాజు ముదిరాజు, లుంగీ రాజు, కిట్టు, వనజ, యమునా ,మనీ ,ఫణింద్ర కుమార్, సుందరి, తదితరులు పాల్గొన్నారు.

# కొన ఊపిరి ఉన్నంతవరకు సంఘ సేవే నా ధ్యేయం

## - పద్మశాలి రాష్ట్ర అధ్యక్ష పదవికి నామినేషన్ వేసిన భూర మల్లేశం

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** రాష్ట్రంలో పద్మశాలి ల సమస్యలు పరిష్కరించానికి ముందుండి పోరాటం చేస్తామని, కొన ఊపిరి ఉన్నంత వరకు సంఘ సేవ చేస్తానని పద్మశాలి సంఘం రాష్ట్ర అధ్యక్ష అభ్యర్థి భూర మల్లేశం పేర్కొన్నారు.బుధవారం ఎల్ బి నగర్ లోని కర్నాటి పంక్షన్ హల్ నుండి ర్యాలీగా వెళ్లి ఎల్.పీ.టి.భవనం లోని 4 వ అంతస్తులో తెలంగాణా రాష్ట్ర పద్మశాలి సంఘం ఎన్నికల కార్యాలయం లో అధికారులతో కలిసి లంచ్ నంగ నామినేషన్ వేశారు.ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.మాది సిద్దపేట జిల్లా చింత మడుగు గ్రామం,నేను ప్రధానో పాద్యాయులుగా పని చేసి పదవీ విరమణ అనంతరం పద్మశాలి లకు సంఘాన్ని బలోపేతం చేయడానికి అధ్యక్షునిగా పోటీ చేస్తున్నాను,పద్మశాలి సంఘం నిర్మించేందుకు కే సి ఆర్ తో మాట్లాడి కోక పేట లోరెండున్నర ఎకరాల భూమి,ఇప్పిండం జరిగిందని భవనం నిర్మాణానికి కోట్లాది



రూపాయలు మంజూరు చేయించమన్నారు.గెలిచిన తర్వాత మొట్ట మొదలు ఏం పని చేయిస్తారని విలే ఖరులు ప్రశ్నించగా తాను గెలువగానే మొట్ట మొదలు రాష్ట్ర పద్మ శాలి భవనం నిర్మించే ఏర్పాట్లు చేస్తామని, నా చివరి బొట్టు ఉన్నంత వరకు పద్మశాలి ల కొరకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో పద్మశాలి నాయకులు డా సతీష్.కొండ రాములు చిలాగమి సుదర్శన్.వనం సుమన్.వీర భద్రయ్య.జనార్ధన్, పీ.వి.ఆదిత్య తో పాటు అన్ని జిల్లాల నుండి అధ్యక్ష, కార్య దర్శులు, కార్యవర్గాలు. పాల్గొన్నారు.వివిధ జిల్లాల నుండి హాజరైన పద్మశాలి సంఘం నాయకులు అభ్యర్థి భూర మల్లేష్ ను శాలువాతో సన్మానించారు.

# ఉప్పల్ బోనాల పండుగకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

## - బోనాల పండుగను పురస్కరించుకొని అన్ని విభాగాల అధికారులతో కార్పొరేటర్ బన్నాల సమీక్ష సమావేశం...

**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ బోనాల పండుగను పురస్కరించుకొని చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్, జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీతా ప్రవీణ్ ముదిరాజ్ జిహెచ్ఎంసి వివిధ శాఖల అధికారులతో కార్పొరేటర్ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్ష సమావేశంలో అన్ని విభాగాల అధికారులతో మాట్లాడుతూ బోనాల పండుగకు ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ వారు రోడ్ల పైన గుంటలు లేకుండా బీటీ



పేచులు వేయాలని, శానిటేషన్ డిపార్ట్మెంట్ వారు అన్ని ఆలయాల వద్ద ప్లాస్టిక్ కవర్లు ఇవ్వాలని, బ్లీచింగ్ పౌడర్ ను చల్లి గుడి పరిసర ప్రాంతాలలో శుభ్రంగా ఉండే విధంగా చర్యలు చేపట్టాలని, ఎంటమాలజీ విభాగం వారు గుడి పరిసర ప్రాంతాల్లో స్ప్రేయింగ్ చేయాల్సిందిగా ఆదేశించడం జరిగింది. అదేవిధంగా వాటర్ వర్క్స్ విభాగం అధికారులు ప్రజలకు మంచినీళ్ల లోటు లేకుండా సమయానుసారం మంచినీళ్లు సరఫరా చేయాలని ఆలయాలకు వెళ్లేదారిలో ఎటువంటి లీకేజీలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, హార్టికల్చర్ డిపార్ట్మెంట్ సిబ్బంది ఆలయాలకు వెళ్లే దారిలో చెట్ల కొమ్మలను గుర్తించి పండగలోపు తొలగించాలని ఆదేశించడం జరిగింది. కార్యక్రమంలో వాటర్ వర్క్స్ డీజీఎం రజనీకాంత్ రెడ్డి, ఏఈ రవీందర్ రెడ్డి, జిహెచ్ఎంసి ఇంజనీరింగ్ విభాగం ఏఈ రాజ్ కుమార్, శానిటేషన్ విభాగం డి ఈ చందన, శానిటేషన్ సూపర్వైజర్ రాజేశ్వర్ రెడ్డి, ఎంటమాలజీ డిపార్ట్మెంట్ ఏఈ నరేష్ రెడ్డి, మరియు వారి సిబ్బంది అజయ్, శేఖర్, బాలు, కేదార్, మొదలగువారు పాల్గొన్నారు.

# "పేదల ఇండ్ల స్థలాలభూపోరాటానికి పార్టీ శ్రేణులు సిద్ధం కావాలి"

## - సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాల మల్లేష్




**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:** వినాయక నగర్ డివిజన్ పరిధిలోని బుధవారంకాసర్ల నాగరాజు అధ్యక్షతన మల్కాజిగిరి మండల సిపిఐ నిర్మాణ కౌన్సిల్ సమావేశం, వినాయక్ నగర్ సీపీఐ పార్టీ కార్యాలయం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్.బాలమల్లేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడ్చల్ జిల్లాలో గ్రామీణ, పట్టణ ప్రాంతాలల్లో స్వంత ఇండ్లు లేని పేదలు వేలాది మంది ఉన్నారని కిరాయిలు కట్టలేక అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు, త్వరలో పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని భూ పోరాటాలు నిర్వహించేందుకు సిపిఐ శ్రేణులు, పేదలు వర్గాల ప్రజలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు, తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 7 నెలలు కావస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీల హామీల మేరకు మహిళలకు ఉచిత బస్ ప్రయాణం, ఇంటి కరెంటు జీరో బిల్లు, రైతులకు 2లక్షల రూమమాఫీ, అమలు పూనుకుంటున్నదని, పేదవాళ్లకు ఇంటి స్థలం ఉంటే ఇల్లు నిర్మించుకోవడానికి 5 లక్షల ఆర్థిక సహాయం చేస్తామని, ప్రతి మహిళలకు నెలకు 2500/- పెన్షన్ ఇస్తామని, పేద విద్యార్థుల చదువులకు ప్రభుత్వం నుండి ఆర్థిక సహాయం చేస్తామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారని, వాటిని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు,మేడ్చల్ మల్కాజ్గిరి సిపిఐ జిల్లా కార్యదర్శి డి జి సాయిల్ గౌడ్ మాట్లాడుతూ రైతాంగ సమస్యలు పరిష్కరించాలని పేదలకు తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వ హాస్పటల్లో మెరుగైన వైద్యం సహాయం అందించాలని డిమాండ్ చేశారు,అనంతరం సీపీఐ మల్కాజ్గిరి మండల నిర్మాణ కౌన్సిల్‌లో మండల కార్యదర్శి టి. యాదయ్య గౌడ్ ను, మండల సహాయ కార్యదర్శులుగా కె.అశోక్ కుమార్, కాసర్ల నాగరాజును, కార్యవర్గ సభ్యులు12తో కలుపుకొని 21 మంది కౌన్సిల్ సభ్యులను మళ్ళీ ఎన్నుకోవడం జరిగింది, ఎన్నికైన 12 మంది కార్యవర్గ సభ్యలకు పనివిభజన చేయడం జరిగింది.ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సిహెచ్. దశరథ్, రొయ్యల కృష్ణమూర్తి, మండల కార్యదర్శి టి.యాదయ్య గౌడ్, సహాయ కార్యదర్శి కాసర్ల నాగరాజు కే.అశోక్ కుమార్, రైతు సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిమ్మలనరసింహులు, ఎస్.వెంకట్ రెడ్డి, ఆల్వాల్ మండల కార్యదర్శి కె. సహాదేవ్, నాయకులు పి. చంద్రయ్య, మహిళా సమైక్య మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి జే.లక్ష్మి, మహిళా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షురాలు రొయ్యల గిరిజ, కౌన్సిల్ సభ్యులు జె. రాములు, బి.యాదగిరి, ఏ.నిరంజన్ గౌడ్, ఆర్.వెంకటేష్ ఏం.లింగం ఎండి.యూసుఫ్ ఎస్ కే.అజిత్, జే.వెంకటరమణ జి.రాములు, కే.ప్రభాకర్, వి.భూమయ్య, సిహెచ్. ఆనందరావు, తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థులకు పుస్తకాలు, బ్యాగుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**తెలంగాణ వీణ/కూకట్ పల్లి:** కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్నవిద్యార్థులకు, తన సొంత నిధులతో గత సంవత్సరం పుస్తకాలు, పెన్నులు, బ్యాగ్ కిట్లను అందించిన ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, ఈ విద్యా సంవత్సరం కూడా అదే విధంగా బ్యాగు కిట్లను అందించారు. బుధవారం బాలనగర్ లోని రాజీవ్ గాంధీ నగర్ లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో, 170 మంది విద్యార్థులకు బ్యాగ్ కిట్లు అందించారు. ఈ కార్యక్రమం లో కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి, ఖాజా , అబ్దుల్ అజీజ్, ఎం.కె. నరేష్ మరియు స్కూల్ హెడ్ మాస్టర్ తదితరులు పాల్గున్నారు.

# పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు రాచకొండ కమిషనర్ సుధీర్ బాబు సత్కారం




**తెలంగాణ వీణ/మల్కాజిగిరి:** రాచకొండ పోలీస్ కమిషనరేట్ లో పనిచేస్తూ బుధవారం పదవీ విరమణ పొందిన పి.ప్రదీప్ కుమార్, అసిస్టెంట్ అకౌంట్స్ ఆఫీసర్, జి.శ్రీనివాసులు, సబ్ ఇన్స్పెక్టర్, షి టీం, కె.వెంకట రావు, అసిస్టెంట్ రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్, CAR అంబర్‌పేట్‌లకు సీపీ నేరేడుమెట్ లోని తన కార్యాలయంలో సన్మానం చేశారు.ఈ సందర్భంగా సీపీ సుధీర్ బాబు మాట్లాడుతూ ఇన్ని రోజులు పోలీసుశాఖలో సమర్థవంతంగా క్రమశిక్షణతో పనిచేసి సేవలు అందించినందుకు అభినందించారు. వారికి రావాల్సిన అన్ని రకాల ప్రయోజనాలు త్వరగా వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమములో పి.ఇందిర, డీసీపీ అడ్మిన్, సుగుణ, చీఫ్ అకౌంట్స్ అధికారి, పోలీస్ అధికారుల సంఘం అధ్యక్షులు సీహెచ్ భద్రా రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కరుణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సౌత్ సెంట్రల్ రైల్వే ముఖ్య పౌర సంబంధాల అధికారి శ్రీధర్‌కు సత్కారం



**తెలంగాణ వీణ,మల్కాజ్గిరి:** సౌత్ సెంట్రల్ రైల్వే పౌర సంబంధాల అధికారిగా ఈ శ్రీధర్ బాధ్యతలు చేపట్టారు. బుధవారం సబర్బన్ ట్రైన్ బస్ ట్రావెల్స్ అసోసియేషన్ లాంగ్ ట్రైన్ ఎమ్ ఎమ్ టి ఎస్ ట్రావెల్స్ అసోసియేషన్ అధ్యక్షుడు నూర్ అహమ్మద్ అలీ , రైల్వే స్టేషన్స్ సాధన సమితి అధ్యక్షుడు మురళీకృష్ణ ముఖ్య పౌర సంబంధాల అధికారిగా బాధ్యతలు చేపట్టిన ఏ శ్రీధర్ ను కలిసి అభినందనలు తెలుపుతూ సత్కరించారు.

# ఓయూ పీఎస్ పరిధిలో వివాహిత అదృశ్యం



**తెలంగాణ వీణ/ఓయూ:** వివాహిత అదృశ్యమైన ఘటన ఉస్మానియా యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం తార్నాక రోడ్ నెంబర్ 8లో నివాసముండే నవీన్ (27) కు సంవత్సరం క్రితం స్వాతి (21)తో వివాహమైంది. సంవత్సరం నుంచి వారు తార్నాకలోనే ఉంటుండగా, నవీన్ సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. శుక్రవారం మధ్యాహ్నం 1.15 గంటలకు విధులకు వెళ్లేందుకు నవీన్ ఇంటి నుంచి బయల్దేరాడు. ఆ సమయంలో స్వాతి ఇంట్లోనే ఉంది. విధులు ముగించుకుని రాత్రి తొమ్మిది గంటలకు తిరిగి వచ్చిన నవీనక్కు ఇంట్లో తన భార్య కనిపించలేదు. సన్నిహితులు, బంధువులను వాకబు చేసినప్పటికీ ఫలితం లభించలేదు. దీంతో నవీన్ ఉస్మానియా యూనివర్సిటీ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో ఉద్యోగుల బదిలీలు జరగాల్సిందే..



**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** తెలంగాణ పుణ్యక్షేత్రం యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో పనిచేస్తున్నటువంటి అధికారులు, ఉద్యోగుల యొక్క బదిలీలను ఆపాలని నిన్న అసెంబ్లీ సాక్షిగా ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య దేవాదాయ మినిస్టర్ కొండా సురేఖ మురళి విన్నవించుకున్న సందర్భంగా స్థానికంగా విమర్శలు లేవనెత్తుతున్నాయి. ఈ సందర్భంగా యాదగిరిగుట్ట పట్టణ బిజెపి శాఖ ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో పట్టణ బిజెపి అధ్యక్షుడు కర్రె ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే గెలవక ముందుకు కాంగ్రెస్ ప్రభుత్వము స్థానికంగా పనిచేసినటువంటి ఉద్యోగులను 12 సంవత్సరాల నుంచి బదిలీ లేకుండా పోవడంతో ఆ ఆలయంలో అవినీతి పేరుకు పోతుందని ఆనాడు చెప్పి ఇప్పుడు ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మాట మార్చి దేవస్థాన ఉద్యోగుల బదిలీలు ఆపడానికి ప్రయత్నం చేస్తుంటే అనుమానాలు రేకెత్తేస్తున్నాయని మీరు లంచం తీసుకున్నారా?లేక డబ్బులకు అమ్ముడుపోయారా? ఏ విధమైన కారణంతోటి బీర్ల ఐలయ్య యాదగిరిగుట్ట దేవస్థానం అధికారుల బదిలీలను అడ్డుకుంటున్నారు మీరు ఎమ్మెల్యేగా గెలిచిన మొదటిగా యాదగిరిగుట్ట పట్టణంలో మెయిన్ రోడ్డు నుండి ఫ్లైఓవర్ ని గడ్డపారలతో కూల్చితామని ప్రజలకు ప్రగబాలు పలికి నేటికి ఆరు నెలలు కావస్తున్న ఆ పనిపై మీకు చిత్తశుద్ధి లేకుండా పోయింది ఈ సందర్భంగా బిజెపి పట్టణ శాఖ ద్వారా ఎమ్మెల్యేకు హెచ్చరిస్తా ఉన్నాము తక్షణమే యా.గుట్ట దేవస్థానంలో బదిలీలు జరగకపోతే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టి అవసరం అయితే రేపు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య దిష్టి దద్దం చేయక చేయడానికి కూడా వెనకాడమని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ నాయకులు బందారపు మల్లేష్, నరేష్, కాదూరి అచ్చయ్య, బెలిదే అశోక్ తదితరులు పాల్గొన్నారు

## ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ





**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం మర్కుక్ మండల్ పాములపర్తి గ్రామలో 31 జులై 2024. ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఎం. బాలకృష్ణ 12వేల రూపాయలు మరియు దానమైన. ముత్తమ్మ కి 19 వేల రూపాయల చెక్కుల పంపిణీ చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా తాజా మాజీ సర్పంచ్ పి. తిరుమల్ రెడ్డి ఉపసర్పంచ్ పద్మ నర్సింలు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు తాండ కనకయ్య గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షుడు క్రాంతి కుమార్ గ్రామ శాఖ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు డి బాలకృష్ణ మరియు నాగరాజు, లక్ష్మణ్,పరశు రాములు, డేగల స్వామి.మంగి కిషన్.రాజయ్య. నవీన్. తదితర పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేస్తాం

### - ధర్మ సమాజ్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా :**రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేయనున్నట్లు ధర్మసమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షులు బోయిని సదన్ మహారాజ్ అన్నారు. స్థానిక ఎన్నికలకు నాయకులు, కార్యకర్తలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. బుధవారం సిద్దిపేట జిల్లా ప్రెస్ క్లబ్ లో ధర్మ సమాజ పార్టీ జిల్లా సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ అన్ని మండలాల్లో పార్టీ బలోపేతం చేయడానికి సంస్థాగత నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. అన్ని మండలాల్లో, గ్రామాల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి పెద్ద ఎత్తున సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండల కమిటీ ల నిర్మాణంపై సమీక్ష నిర్వహించారు. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పై ధర్మ సమాజ్ పార్టీ పోరాటం చేయనుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు మంద జ్యోతి, జిల్లా ఉపాధ్యక్షులు ర్యాగట్ల చందు, ప్రధాన కార్యదర్శి యాదగిరి, కార్యదర్శి డిబి .రాజు, జిల్లా నాయకులు ప్రసన్న, అనిల్,దీపక్,సురేష్, ప్రశాంత్,మల్లేశం, ఎల్లయ్య,సురేష్,అంజిబాబు,కనకరాజు,రాజశేఖర్ ఉమ్మడి మెదక్ జిల్లా ( డి ఎస్ యు ) ఇన్చార్జి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రముఖ వార్త పాత్రికేయులు వెంకటేష్ చారిని పరామర్శించిన రామకోటి రామరాజు



**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:**సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన ప్రముఖ వార్త పాత్రికేయులు వెంకటేష్ చారి ద్విచక్ర వాహనానికి అడ్డంగా వచ్చిన శునకాలతో గాయాల పాలయ్యారు . వెంకట చారి నివాసంలో పరామర్శించి ధైర్యంగా ఉండాలని మనోధైర్యాన్ని కల్పించారు రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక, అధ్యక్షులు రామకోటి రామరాజు. వీధి కుక్కకల వల్ల చాలా మంది గాయాలపాలు అవుతున్నారని కుక్కల పై ప్రభుత్వం తగు చర్యలు తీసుకోవాలని కోరారు.సామాజిక కార్యకర్త సాధిక్ పాషా, స్వామి చారి తదితరులు ఉన్నారు.

## ఆయిల్ పామ్ పుగుత్తులను తొలగించండి

**తెలంగాణ వీణ/సిద్దిపేట జిల్లా:** మర్కుక్ మండలంలోని శివర్ వెంకటపూర్ గ్రామాల్లోని రైతు అశోక్ ఆయిల్ పామ్ తోటను మండల వ్యవసాయ అధికారి టి నాగేందర్ రెడ్డి మరియు ఆయిల్ ఫెడ్ అధికారి విజయ్ సందర్శించడం జరిగింది. ప్రస్తుతం మర్కుక్ మండలంలోని ఆయిల్ ఫామ్ తోటలు గుత్తులు వేసే దశలో ఉన్నాయని తెలియజేశారు. ఆయిల్ పామ్ తోటలలో పూల గుత్తులను (అబీలేషన్) తీయుట పై రైతుల అవగాహన కల్పించారు.సాధారణంగా ఆయిల్ పామ్ మొక్కలు నాటిన 14 నుండి 18 నెలల్లో పూతకు వస్తాయి. ఒకే మొక్కపై ఆడ మరియు మగ పుష్పాలు పూస్తాయి. తొలి దశలో వేరు వ్యవస్థ బాగా అభివృద్ధి చెందాలంటే, తొలి దశలో వచ్చే పూలను తీసివేయాలి. ఈ ప్రక్రియ 30 నెలల వరకు చేసుకోవాలని సూచించారు. రైతులు నీటి యాజమాన్యం ఎరువుల యాజమాన్యం మరియు పురుగుల యాజమాన్యంలో తగిన జాగ్రత్తలు పాటించాలని తెలియజేశారు. ములుగు ఆయిల్ పామ్ చెట్టు ఆయిల్ పామ్ తోటలో మొక్కల మధ్య దూరం ఎక్కువ కనుక తొలి 3 సంవత్సరాల కాలంలో అంతర పంటలు పండించి రైతులు ఆదాయం పొందవచ్చునని తెలియజేశారు. 8 సంవత్సరాల తరువాత కోకో ,మిరియాలు వంటి అంతర్ పంటలను సాగు చేసుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు.



## మంచి విద్యా బోధనతో యాదగిరిగుట్ట ప్రభుత్వ పాఠశాల

### - చదువుల తల్లి వడిలో విద్యార్థులు..

**తెలంగాణ వీణ/యాదగిరిగుట్ట:** ప్రభుత్వం పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచి విద్యాబోధన బోధిస్తున్న ఉపాధ్యాయులు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (సక్సెస్) మీడియం యాదగిరిపల్లి లో మునుపటి ఏడు కంటే ఈ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెరిగిందని,ప్రస్తుతం 255 మంది విద్యార్థులు ఉన్నారని, ప్రభుత్వం ద్వారా కేటాయించిన స్కూల్ లో ప్రతి విద్యార్థి కి రెండు జతల యూనిఫాంతోపాటు పాఠ్యపుస్తకాలు కూడా విద్యార్థులకు అందించామని స్కూల్ ఉపాధ్యాయు తెలిపారు.అంతేకాకుండా పాఠశాలలో ప్రతి రోజూ సన్న బియ్యంతో వండిన పౌష్టికాహారం రుచిరమైన భోజనం, అలాగే రెండు రోజుల ఒక్కసారి ఉడకపెట్టిన కోడి గుడ్డు భోజనం తో పాటు ఇస్తున్నామని స్కూల్ ఇంచార్జ్ టీచరు అన్నారు. ప్రవేట్ స్కూల్ లకు తీసిపోకుండా.. విద్యార్థుల అన్ని విధాల మౌలిక సదుపాయాలు కల్పించారు.ప్రభుత్వ పాఠశాలలో చేరడానికి యాదగిరిగుట్ట పట్టణ గ్రామీణ ప్రాంతాల నుండి విద్యార్థులు వస్తున్నారని సంతోషం వ్యక్తం చేశారు.. మా స్కూల్లో మా టీచర్లు పాఠాలు బాగా అందరికీ అర్థం అయ్యేలా విద్యా బోధన,చక్కటి ఆదరణ పొందిన ఉపాధ్యాయులు అని, మధ్యాహ్న భోజనం కూడా రుచికరంగా ఉంటుందని విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.





## జిహెచ్ఎంసి శానిటైజషన్ స్పెషల్ డ్రైవ్ పైన కార్పొరేటర్ శ్రావణ్ సమీక్ష..

**తెలంగాణ వీణ/మల్కాజ్గిరి:**మల్కాజ్గిరి జి. హెచ్.ఎం. సి సర్కిల్ కార్యాలయంలో శానిటైజషన్ సిబ్బందితో పది రోజులు చెప్పట్టిన స్పెషల్ డ్రైవ్ పైన మల్కాజ్గిరి కార్పొరేటర్ శ్రావణ్ సమావేశం బుధవారం నిర్వహించారు.ఈ సందర్బంగా ఏర్పడిన సమస్యలను గుర్తించి జోనల్ కమిషనర్ రవికిరణ్ కి ఫోన్ ద్వారా తెలిపారు.ముక్యంగా వాటర్ వర్క్స్ లో సిల్ట్ ఎత్తివేత సక్రిగా జరగక పోవడం వల్ల జి. హెచ్ ఎం. సి కి చెడ్డ పేరు వస్తోందని సిబ్బంది చెప్పడం జరిగింది.రాంకీ వారి సహకార లేమి వల్ల సైతం ఇబ్బంది పడుతున్నామని, సొంతంగా బాబీ కట్, జె. సి. బి లను ఏర్పాటు చెయ్యడం వల్ల మాత్రమే సమస్య పరిష్కరించగలమని అన్నారు.సిబ్బంది లేమి సైతం ప్రధాన సమస్యగా మారిందని అన్నారు.ఈ కార్యక్రమం లో సూపెర్వైసోర్ శ్రీనివాస్, నాగరాజ్, శ్రీనివాస్ రెడ్డి, ఎస్. ఫ్. ఏ గిరి, వసంత, ఊర్మిళ తదితరులు పాల్గొన్నారు.



## టూ వీలర్ మెకానిక్‌లకు బిఎస్ 6 సర్టిఫికెట్ అందజేత



**తెలంగాణ వీణ/ సిద్దిపేట జిల్లా:**సిద్దిపేట జిల్లాలో టు వీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్యాస్ట్రాల్ ఫిలిం కంపెనీ గతంలో బిఎస్ సిక్స్ ట్రైనింగ్ ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా తెలంగాణ స్టేట్ ప్రెసిడెంట్ తడిసిన వెంకటరెడ్డి మాట్లాడుతూ కాలంలో బీఎస్ సిక్స్ ట్రైనింగ్ చాలా అవసరమని అన్నారు.అనంతరం ట్రైనింగ్ పూర్తి చేసిన మెకానిక్ లకు క్యాస్ట్రాల్ ఫిలిం కంపెనీ,క్యాస్ట్రాల్ ఆయిల్ సర్టిఫికెట్ అందజేశారు.సర్టిఫికెట్ అందుకున్న మర్కుక్ మండల ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ,కోశాధికారి శ్రీరామ్ నరేష్, దుబ్బాక సురేష్,బచ్చలి ఆనంద్,మెరుపు సిద్ధార్థ,వరిగంటి నరేష్ లు ఉన్నారు.

G9 TV తెలుగు
తెలంగాణ వీణ
For Advertisements
8328209811
Flat No 204,
Mythri Appartments,
Opp BSNL Office, ECIL

# రామాయణంలోకి అడుగు పెడుతున్న కునాల్



బాలీవుడ్‌లో ఎంతో ప్రతిష్ఠాత్మకంగా తెరకెక్కుతోన్న చిత్రం 'రామాయణ'. నితేశ్ తివారీ దర్శకత్వంలో బాలీవుడ్ అగ్ర నిర్మాతలతో కలిసి అల్లు అరవింద్ దీన్ని రూపొందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించి వార్తలు సోషల్ మీడియాలో ఎన్నోసార్లు వైరల్ కాగా.. తాజాగా ఈ భారీ ప్రాజెక్ట్‌లో మరో నటుడు భాగం కానున్నారనే వార్త తెగ షేర్ అవుతోంది. బాలీవుడ్ నటుడు కునాల్ కపూర్ 'రామాయణ'లో కీలకపాత్రలో కనిపించనున్నట్లు తెలుస్తోంది. దీనికోసం ఆయనకు స్క్రీన్ టెస్ట్ కూడా నిర్వహించినట్లు బాలీవుడ్ మీడియాలో వార్తలు వస్తున్నాయి. తన పాత్ర కోసం రిహార్సిల్స్ చేస్తున్నారని టాక్. అయితే, ఈ పాత్రకు సంబంధించిన వివరాలను చిత్రబృందం గోప్యంగా ఉంచాలని భావిస్తోందట. చిరంజీవి హీరోగా వశిష్ఠ దర్శకత్వంలో రానున్న 'విశ్వంభర'లోనూ కునాల్ నటిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో ఆయన విలన్ పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. 'రామాయణ' విషయానికొస్తే.. చిత్రాన్ని రెండు భాగాలుగా తీయాలని మేకర్స్ భావిస్తున్నారు. 2025 డిసెంబర్ నాటికి షూటింగ్ పూర్తి చేయాలనుకుంటున్నారు. దీని కోసం పన్నెండు భారీ సెట్లను కూడా సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. అయోధ్య, మిథిలా నగరాలను తలపించేలా వాటిని తీర్చి దిద్దుతోందట మూవీ యూనిట్. 3డీ ఫార్మాట్‌లో, భారీ వ్యయంతో ముంబయిలో వీటిని రూపొందిస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. ఇప్పటికే దీని షూటింగ్‌ను ప్రారంభించారు. ఈ చిత్రీకరణకు సంబంధించిన కొన్ని ఫొటోలు కూడా సోషల్ మీడియాలో ఇటీవల సందడి చేశాయి. ఇందులో రాముడి పాత్రలో రణ్‌బీర్ కపూర్ , సీతగా సాయి పల్లవి, రావణుడిగా యశ్, హనుమంతుడి పాత్రలో సన్నీ దేవోల్, కైకేయిగా లారాదత్తా, శూర్పణఖగా రకుల్‌ప్రీత్‌సింగ్ కనిపించనున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి సంబంధించిన అధికారిక సమాచారం కోసం సినీ ప్రియులంతా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# విడుదలకు సిద్ధంగా రెండు భారీ సినిమాలు

- 15న రానున్న డబుల్ ఇస్మార్ట్, మిస్టర్ బచ్చన్








రామ్ కథానాయకుడిగా పూరి జగన్నాథ్ దర్శకత్వంలో రానున్న సినిమా 'డబుల్ ఇస్మార్ట్', అలాగే హీరో రవితేజ– డైరెక్టర్ హరీశ్ శంకర్ కాంబినేషన్‌లో రూపొందుతున్న తాజా చిత్రం 'మిస్టర్ బచ్చన్'. ఈ రెండు మూవీలు ఆగస్టు 15న విడుదల కానున్నాయి. తాజాగా వీటికి సంబంధించిన అప్‌డేట్స్ సోషల్ మీడియాలో సందడి చేస్తోన్నాయి. 'డబుల్ ఇస్మార్ట్'లో మాస్ పాత్రలో కనిపించనున్న రామ్ పోతినేని.. క్లాసీ లుక్‌లో తన పాత్రకు డబ్బింగ్‌ను పూర్తి చేశారు. దీనికి సంబంధించిన వీడియోను పంచుకున్నారు. 'మాస్ మ్యాడ్‌నెస్‌కు సిద్ధమా' అనే క్యాప్షన్ పెట్టారు. మరోవైపు 'మిస్టర్ బచ్చన్' పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా శరవేగంగా జరుగుతున్నాయి. ఈ చిత్రంలో తన పాత్రకు డబ్బింగ్ పూర్తి చేసినట్లు కథానాయిక భాగ్యశ్రీ బోర్సే వెల్లడించారు. ఆమెకు ఇది టాలీవుడ్‌లో తొలి సినిమా అయినప్పటికీ స్వయంగా తెలుగు నేర్చుకొని తానే డబ్బింగ్ చెప్పారని చిత్రబృందం తెలిపింది. దీంతో సోషల్ మీడియాలో ఆమెపై ప్రశంసలు వెల్లువెత్తు తున్నాయి.'డబుల్ ఇస్మార్ట్' విషయాకిస్తే.. పూరి–రామ్‌ల హిట్ కాంబోలో తెరకెక్కిన 'ఇస్మార్ట్ శంకర్'కు సీక్వెల్‌గా ఇది రానుంది. ఆ సినిమా ప్రేక్షకాదరణ సొంతం చేసుకోవడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. అలాగే 'మిస్టర్ బచ్చన్' టీజర్, పాటలు ప్రేక్షకుల్లో ఆసక్తిని కలిగించాయి. 'ప్రేక్షకుల్ని పాత జ్ఞాపకాల్లోకి తీసుకెళ్తుందీ చిత్రం' అని విడుదల చేసిన వీడియోలు అందరినీ ఆకట్టుకుంటున్నాయి. యూట్యూబ్‌లోనూ భారీ వ్యూస్‌తో ట్రెండింగ్‌లో కొనసాగుతున్నాయి.

# బాలయ్య 50 ఏళ్ల సినీ ప్రస్థానం

- సెప్టెంబర్ 1న ఘన సన్మానికి నిర్ణయం

నందమూరి బాలకృష్ణ 50ఏళ్ల సినీ ప్రయాణం సందర్భాన్ని పురస్కరించుకుని తెలుగు సినీ పరిశ్రమ ఆయనను ఘనంగా సన్మానించాలని నిర్ణయం తీసుకుంది.నందమూరి బాలకృష్ణ తొలిసారి నటించిన 'తాతమ్మ కల' సినిమా 1974 ఆగస్టు 30న విడుదలైంది. అంటే రానున్న ఆగస్టు 30కి బాలకృష్ణ నటుడిగా 50 సంవత్సరాలు పూర్తి చేసుకోబోతున్నారు. ఈ సందర్భంగా ఈ క్రమంలో తెలుగు చలన చిత్ర వాణిజ్యమండలి కార్యదర్శి కె.ఎల్.దామోదర్ ప్రసాద్, అధ్యక్షుడు సునీల్ నారంగ్, తెలుగు సినీ నిర్మాతల మండలి కార్యదర్శి టి.ప్రసన్నకుమార్, తెలుగు సినీ కార్మిక సమాఖ్య అధ్యక్షుడు వల్లభనేని అనిల్ ఇటీవల బాలకృష్ణని కలిసి, సన్మాన వేడుకు అంగీకరించాలని కోరగా అందుకు ఆయన గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఈ నేసథ్యంలో సెప్టెంబర్ 1న సాయంత్రం హైదరాబాద్‌లో అంగరంగ వైభవంగా ఈ ఉత్సవం నిర్వహించాలని నిర్ణయం తీసుకున్నారు.ఈ సన్మాన వేడుకకు దేశ వ్యాప్తంగా అన్ని సినిమా ఇండస్ట్రీలు, ఇతర రంగాలకు చెందిన ప్రముఖులను ఈ వేడుకకు ఆహ్వానిస్తున్నారు. ఈ నేపథ్యంలో బాలకృష్ణ సినిమా రంగానికి చేసిన, చేస్తున్న సేవలను ప్రస్తావిస్తూ ఓ ఆహ్వాన పత్రికను రూపొందించి విడుదల చేశారు. ఇందులో బాలకృష్ణ సినిమాల పరంగా సాధించిన రికార్డులను, రాజకీయాల్లో, సామాజిక కార్యమాల్లో ఆయన చేస్తున్న సేవలను పొందుపరిచారు. ఇప్పుడు ఈ ఆహ్వాన పత్రిక సోషల్ మీడియాలో బాగా వైరల్ అవుతోంది. మీరూ చూసేయండి.










Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med
Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written